RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
మంగళవారం , 28 - 4 -2026

# సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

**జిఎం(పర్సనల్) ఈఈ అండ్ ఆర్‌సి ఏజేఎం మురళీధర్ రావు**







కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

సింగరేణి కార్పొరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రాంత 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్,బాక్సింగ్, ఫుట్ బాల్, వాలీబాల్, ఉషు,కరాటే, డ్రాయింగ్ మొదలగు వివిధ క్రీడా విభాగాలలో సోమవారం నుండి మే 21వ తేదీ వరకు జరిగే ఉచిత వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగపరుచుకోవాలని జిఎం పర్సనల్ ఏజయం మురళీధర్ రావు పేర్కొన్నారు. సోమవారం ప్రకాశం స్టేడియం నందు జిఎం(పర్సనల్) ఈఈ అండ్ ఆర్‌సి ఏజేఎం మురళీధర్ రావు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల, బాలికలు ఎంతో విలువైన ఈ వేసవి సెలవులను వృధా చేయకుండా, మానసిక ఉల్లాసానికి, సృజనాత్మకు, శారీరక ధృడత్వానికి ఎంతో ఉపయోగపడే ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ వేసవి శిక్షణా శిబిరంలో అనుబవజ్ఞులైన శిక్షకులచే అథ్లెటిక్స్, బాక్సింగ్, కరాటే, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, వాలీబాల్, ఉషు క్రీడా శిక్షణ ఇప్పించడం జరుగు తుం దన్నారు. ప్రతీ రోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు, సాయంత్రం 5 గంటల 7 గంటల వరకు, డ్రాయింగ్ శిక్షణ ఉదయం7గంటల నుండి 8 గంటల వరకు నిర్వహిం చబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.పి తాంబర రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రతినిధి కె.కమలాకర్, డివై.పిఎం అండ్ స్పోర్ట్స్ మేనేజర్, హనరరీ సెక్రటరి కే.సునీల్ కుమార్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి.పోస్ నెట్, శిక్షకులు, బాల బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గూడెంలో బిఆర్ఎస్ దినోత్సవ వేడుకలు

**- పార్టీ జెండాను ఆవిష్కరించిన మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేందర్**



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ పార్టీ పతాక ఆవిష్కరణ చేశారు. తొలుత తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు...ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత, రథసారథి కేసీఆర్ బీఆర్ఎస్‌ను స్థాపించారన్నారు.ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం నెరవేరిందని పేర్కొన్నారు. అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం కృషి చేయాల్సి వచ్చిందన్నారు. కుట్రలు, ప్రలోభాలతో ఉద్యమాన్ని ఆపాలని ప్రయత్నించినా, ప్రజల సంకల్పం గెలిచిందని వివరించారు.రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యమైందని పేర్కొన్నారు. గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సమస్యలను పరిష్కరించిందని వివరించారు. ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ ప్రత్యేక స్థానం సంపాదించుకుందని తెలిపారు. కేసీఆర్ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటంతో తెలంగాణను సాధించుకోవడంతో పాటు అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రాన్ని దేశంలోనే ముందు వరుసలో నిలిపామని పేర్కొన్నారు. 'ఉద్యమం నుంచి పుట్టిన పార్టీకి ప్రజలే బలం.. ప్రజలే భవిష్యత్తు' అని పేర్కొంటూ, బీఆర్ఎస్ పార్టీ 26 ఏళ్ల సేవలను స్మరించుకుంటూ, భవిష్యత్తులో మరింత శక్తివంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మంతపురి రాజుగౌడ్, కొట్టి వెంకటేశ్వరరావు సంకుబాపన అనుదీప్ లక్కినేని సురేందర్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ ఎంపిపి బాదావత్ శాంతి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, టీబీజీకేఎస్ నాయకులు కాపు కృష్ణ, కార్పొరేటర్లు సింధు తపస్వి, మల్హోత్రా సాగర్, మండల పార్టీ అధ్యక్షులు ముత్యాల రాజేష్, సత్యనారాయణ నాయక్, వరప్రసాద్,మైనార్టీ సెల్ నాయకులు మునీర్ ఎండి హుస్సేన్, యువజన నాయకులు కన్ని, చింతలపూడి జగన్, దాసరిసురేష్ యాదవ్, జగడం కిరణ్,అఖిల్ మహర్షి, బానోతు రాము, సంఘపు రాము, టేకులపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- పార్టీ జెండాను ఆవిష్కరించిన కాపు సీతాలక్ష్మి, కాపుకృష్ణ**



కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

భారత రాష్ట్ర సమితి పార్టీకి అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్), బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం సెంటర్, కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లలో, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆఫీస్ లో జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, కార్పొరేటర్ సాగర్, మాజీ వార్డ్ కౌన్సిలర్లు వేముల ప్రసాద్ బాబు, బండారి రుక్మంగాధర్ రావు, అంబుల వేణుగోపాల్, హుస్సేన్ మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, టీబీజీకేఎస్ నాయకులు మహేందర్ నమిల్ల వెంకటేశ్వర్లు, సూరజ్ సూర్యనారాయణ రాజేష్ జైపాల్, సూరిబాబు, ఖాజా,ముద్దంగుల మహేష్, పూర్ణచంద్రరావు, మనోజ్, షమ్మీ,, నగేష్, షరీఫ్ సుందర్ పాషి, బషీర్ బాబుజాన్, అక్బర్, రాజేందర్, చంద్రయ్య, అశోక్, బుద్ది మధు, దుబ్బ మధు,కన్ని శివకుమార్ జగడం కిరణ్,, కిరణ్, యశ్వంత్,సిద్దు, షోయబ్ అమన్, రాజు,లచ్చి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- మే నెల నుండి కేసీఆర్ నాయకత్వంలో దూసుకుపోనున్న బిఆర్ఎస్**

**పార్టీ మాజీ మంత్రి, నియోజకవర్గం ఇంచార్జి వనమా**



పాల్వంచ (తెలంగాణ వాణి)

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మాజీ మంత్రి, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఘనంగా వేడుకలు జరిగాయి. సోమవారం మాజీ మంత్రి వనమా ఇంటి ఆవరణలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కటింగ్ చేసిన వనమా ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను తిరిగి ముఖ్యమంత్రిని చేయడమే మన ధ్యేయమని వనమా పేర్కొన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ సారధ్యంలో తెలంగాణను సాధించిన పార్టీయే బిఆర్ఎస్అని వివరించారు.తెలంగాణ చరిత్రలో కేసీఆర్ దేశానికే రోల్ మోడల్ గా కేసీఆర్ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు కిలారు నాగేశ్వరరావు, పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరాంమూర్తి, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కనగాల బాలకృష్ణ, మల్లెల రవిచంద్ర, కాల్వ ప్రకాష్, దాసరి నాగేశ్వరరావు, 37వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మదుచంద్, 7వ డివిజన్ కార్పొరేటర్ సింధు తపస్వి, 39వ డివిజన్ కార్పొరేటర్ గోవడ గుణ చరిత్, 32వ డివిజన్ కార్పొరేటర్ గూగులోత్ రాంబాబు, పాల్వంచ టౌన్ మహిళా ప్రెసిడెంట్ బట్టు మంజుల, 46వ డివిజన్ ఇంచార్జ ముత్యాల ప్రవీణ్, 47వ డివిజన్ ఇంచార్జ్ మిరియాల అలివేలు, 9వ డివిజన్ ఇంచార్జ్ కాలం రాజమ్మ, 33వ డివిజన్ ఇంచార్జ్ భూక్య వీరన్న, 31వ డివిజన్ ఇంచార్జ్ శంకర్, 48వ డివిజన్ ఇంచార్జ్ గూగులోత్ సేవియా, 41వ డివిజన్ ఇంచార్జ్ బాకూరి లక్ష్మీనారాయణ, 40 డివిజన్ ఇంచార్జ్ దాసరి సురేష్ కుమార్, 44వ డివిజన్ ఇంచార్జ్ చింతలచెరువు దుర్గాప్రసాద్ బిఆర్ఎస్వి విద్యార్థి విభాగ అధ్యక్షులు దుర్గాప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు ఆనంద్, అక్బర్, హబీబ్, కంచర్ల రామారావు, ఫిరోజ్, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

## 50వ డివిజన్‌లో పెద్ద ఎత్తున గులాబీ జెండా పండుగ



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 50వ డివిజన్లో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మాజి మంత్రి వనమా, రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాలతో వనమా రాఘవ పర్యవేక్షణలో పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.కార్యకర్తలు, నాయకులు కలిసి జెండా ఆవిష్కరణ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, తెలంగాణ బాపు కేసీఆర్ రెండు దశాబ్దాల క్రితం తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి స్వరాష్ట్రాన్ని సాధించిన విధానాన్ని గుర్తు చేసుకున్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం గులాబీ శ్రేణులకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.50వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు బి. శ్రీను, శ్రీధర్, అహ్మద్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి పాల్గొని పార్టీ ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ ప్రాంత ప్రజలు ఎంతగానో ఉద్యమించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంబుల వేణు, పల్లపు రాజు, పలు డివిజన్ల ఇంచార్జులు జి ఆర్ బస్తికీ చెందిన వేమూరి శివ, జగడం కిరణ్, పిల్లి కుమార్, డికొండ సునీత, లచ్చిరాం, మైనార్టీ సీనియర్ నాయకులు ఎస్.కె జానీ భాయ్, న్యాయవాది సాధిక్ భాయ్, టీబీజీకేఎస్ నాయకులు మొయ్య సూరి పాల్గొన్నారు. స్థానిక నాయకులు గోవర్ధన్, శివ, ఉమా, సాగర్, అల్లీ, నిరంజన్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీలో ఆ ముగ్గురు సభ్యుల నియామకం ఎలా జరిగింది



హైదరాబాద్ (తెలంగాణ వాణి)

తెలంగాణ రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీలో ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకుండా ముగ్గురు సభ్యులను నియమించడంపై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు సమాచార శాఖ కమిషనర్ ముకుంద రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. సోమవారం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధుల బృందం కమిషనర్ ను కలిసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తను కొనసాగుతున్న యూనియన్ నుండి ముగ్గురు అనుబంధ సంఘ సభ్యులను స్వయంగా నామినేట్ చేసి నిబంధనలకు విరుద్ధంగా గత సమావేశంలో రాష్ట్ర మీడియా అక్రెడిటేషన్ సభ్యులుగా ప్రకటించారని తెలిపారు. అంతే కాక వారిని సమావేశంలో కూర్చోవడానికి అనుమతించారని అన్నారు. 252 జీవో ప్రకారం వీడియో జర్నలిస్ట్, ఫోటో జర్నలిస్ట్, చిన్న పత్రికల నుండి ముగ్గురు సభ్యులను గత నెల రోజుల క్రితమే అధికారికంగా ఒక్కొక్కరు చొప్పున ఎంపిక చేసి ప్రకటించారని, మళ్ళీ అదే కోటా కింద మరో ముగ్గురు సభ్యులను తాజాగా నామినేట్ చేయడం, ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుండి ఎలాంటి అధికారిక ఉత్తర్వులు వెలువడకపోవడాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. నూతనంగా నియమించిన సభ్యులతో ఫోటో జర్నలిస్ట్ కోటా కింద ఇద్దరు, వీడియో జర్నలిస్ట్ కోట కింద ఇద్దరు, చిన్న పత్రికల కోట కింద ఇద్దరు సభ్యులు జీవో కు విరుద్ధంగా కొనసాగుతున్నారని ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. చైర్మన్ ఇష్టానుసారంగా తనకు అనుకూలమైన వ్యక్తులను సభ్యులుగా నియమించుకోవడం పట్ల వారు అభ్యంతరాన్ని తెలిపారు. వెంటనే ఈ విషయంలో చొరవ తీసుకొని సమస్య పరిష్కరించకపోతే కోర్టులో సవాలు చేస్తామని తెలిపారు. కమిషనర్ ను కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి యోగానందం, హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ నవీన్ కుమార్ యారా, ఐజెయు జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్ తదితరులున్నారు.

## ప్రాజెక్టు ప్లానింగ్‌లో అక్రమ నియమాకాలపై చర్యలు తీసుకోవాలి



**- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా**

కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ప్రాజెక్టు ప్లానింగ్ విభాగంలో కాంట్రాక్టు కార్మికుల అక్రమ నియమాకంపై విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ ప్రాజెక్టు ప్లానింగ్ విభాగంలో కొంతమంది అధికారులు కాంట్రాక్ట్ కార్మికుల నియామకంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ పైరవీలకు పాల్పడి నియమాకాలు చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుడు విధులకు హాజరు కావాలంటే ముందుగా మెడికల్ ఫిట్, సీఎంపిఎఫ్ నెంబర్ ఉంటేనే విధులకు హాజరు కావాల్సి ఉన్నదని పేర్కొన్నారు. కాని దానికి విరుద్ధంగా గత నెల రోజుల నుండి ఎటువంటి ఎటువంటి నిబంధనలను పాటించకుండా అక్రమంగా కొంతమంది అధికారులు తమ సొంత వారిని నియమించుకొని విధులకు తీసుకుంటున్నారని విమర్శించారు. దీనిపై సింగరేణి విజిలెన్స్ అధికారులకు, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ప్రాజెక్టు ప్లానింగ్ అధికారులు లెక్కలేనితనంగా వ్యవహరిస్తూ నిబంధనలను అధిక్రమిస్తున్నారని విమర్శించారు. ప్రాజెక్టు ప్లానింగ్ లో స్కిల్ కాంట్రాక్ట్ కార్మికులను విధులకు తీసుకోవాలంటే గత అనేక సంవత్సరాల నుండి కొంత మంది దగ్గర దరఖాస్తుల తీసుకొని ఇంటర్వ్యూలు నిర్వహించి మెరిట్ ఆధారంగా సెలెక్ట్ చేసేవారని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం అలా చేయకుండా అధికారులు తమ సొంత వారిని డైరెక్టుగా రిక్రూట్ చేసుకోవడం దుర్మార్గమని అన్నారు. స్థానికులకే ప్రధానంగా ఉపాధి కల్పించాలని టెండర్ ఆర్డర్ లో ఉన్నప్పటికీ స్థానికేతరులను రిక్రూట్ చేసుకోవడం సరికాదని ఆరోపించారు. ప్లానింగ్ ఆఫీసులో అప్రెంటిస్ కి కొంతమంది హాజరు కాకపోయినప్పటికీ హాజరైనట్టుగా అటెండెన్స్ వేస్తున్నారని,అధికార దుర్యోగానికి కొంతమంది అధికారులు పాల ఏడుతున్నారని విమర్శించారు. దీనిపై సింగరేణి ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని,సింగరేణిలో జరుగుతున్న అనేక అవినీతి అక్రమాలపై విచారణలు జరుగుతున్న నేపథ్యంలో ఇటువంటి వాటికి పాల్పడటం మరింత దారుణమని,లెక్కలేని తనానికి నిదర్శనమని విమర్శించారు.ఇదే పద్ధతులు కొనసాగితే భవిష్యత్తులో మరింత ఆందోళనలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎం చంద్రశేఖర్, కే నరసింహా, అనసూర్య, లక్ష్మి, శాంత, కిరణ్, రాజశేఖర్, గోపి, శ్రీను, వాసవి, విజయ శ్రీ, నిర్మల, వెంకన్న, సాగర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామస్వామి కల్యాణోత్సవానికి ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



శంకరపట్నం (తెలంగాణ వాణి)

శంకర పట్నం మండలం ముత్తారం గ్రామంలో సోమవారం జరిగిన శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సవానికి మానకొండూర్ ఎమ్మెల్యే , టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ఎమ్మెల్యే ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణకు ఆలయ పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతంపలికి ఆశీర్వచనాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పి టిసి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవ య్య గౌడ్ తదితరులు ఉన్నారు.

### గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరు

శంకరపట్నం మండలం ముత్తారం గ్రామంలో పురవాణి రవి దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా.కవ్వంపల్లి సత్య నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా రవి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.